# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.28.12.2025.**

**వేడుకలు ఆమోదయోగ్యం – ఆహ్లాదకరంగా - ఆరోగ్యంగా - హానిరహితంగా ఉండాలి. నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి రాజశేఖర్ బాబు , ఐ. పి. ఎస్. గారు**

ఎన్.టి.ఆర్.జిల్లా నగర ప్రజలకు , పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసు కమిషనర్ శ్రీ ఎస్. వి రాజశేఖర్ బాబు , ఐ. పి. ఎస్. గారి 2026 సంవత్సర నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఈ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేది రాత్రి నిర్వహించుకొనే వేడుకలకు ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పని సరి చేయటమైనది. కావున ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి పోలీసులకు సహకరిస్తూ, పోలీసు కఠిన చర్యలు నుంచి దూరంగా వుండాలని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి రాజశేఖర్ బాబు, ఐ. పి. ఎస్ గారు విజయవాడ ప్రజలకు విజ్ఞప్తి చేయట మైనది.

**నగర ప్రజలకు సూచనలు:-**

- **అర్ధరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేదు.**
- **వాహనములు నడుపు వ్యక్తి అతి వేఘంగా, అజాగ్రత్తగా వాహనము నడప రాదు.**
- **ట్రిపుల్ రైడింగ్ చేసి వాహనము నడుప రాదు.**
- **మద్యం సేవించి వాహనములు నడుప రాదు.**
- **ప్రధాన రహదారులు అయిన బందర్ రోడ్డు, ఏలూరు రోడ్డు, బి.ఆర్.టి. ఎస్. రోడ్ల పై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధించబడును. అదే విధంగా బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్లు (కొత్త, పాత) , కనక దుర్గా ఫ్లైఓవర్ ల పై ట్రాఫిక్ అనుమతించ బడదు.**
- **గుంపులు గుంపులుగా చేరి నడి రోడ్డు పై కేకులు కోసి అల్లర్లు చేయరాదు.**
- **డిసెంబర్ 31వ తేది రాత్రివేళ కేకలు వేస్తూ వాహనములపై తిరుగ రాదు.**
- **హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.**
- **డిసెంబర్ 31వ తేది రాత్రివేళ నగరంలో గస్తీ ముమ్మరంగా వుంటుంది.**

ప్రత్యేక హెచ్చరిక:-

- **మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.**
- **మద్యం సేవించి వాహనములు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోన బడును.**
- **ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసివేసి అధిక శబ్దాలతో హోరెత్తించడం, అతి వేగంతో రోడ్ల పై తిరగటం, వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం, బాణాసంచా పేల్చడం వంటి వాటివలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు , రోగులకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికీ పాల్పడితే తగిన చర్యలు తీసుకోన బడును**.

పై సూచనలను పాటించి నూతన సంవత్సర వేడుకలను ఆహ్లాదకర వాతావరణం లో జాగ్రత్తగా

రోడ్డు ప్రమాదములకులోను కాకుండా, ఇతరులను ఇబ్బందులకు మరియు ప్రమాదాలకు గురిచేయకుండా జరుపుకోవాలని పోలీసు వారి విజ్ఞప్తి.

* * *